జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీగా మంజులా సింగ్

అబిడ్స్, అక్టోబర్ 7: జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా మంజులా సింగ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన సయ్యద్ సయీదుద్దీన్‌ను 17వ సర్కిల్‌కు బదిలీ చేసి ఆయన స్థానంలో ఫలక్‌నుమాలో విధులు నిర్వహిస్తున్న మంజులాసింగ్‌ను ఇక్కడికి బదిలీ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల మేరకు సోమవారం ఆమె ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించి.. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. భవన నిర్మాణాలు జ రిపేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలు చేపడితే కఠి న చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

నియామకం..

కొండల్

కోలా స్వప్న

అంబర్‌పేట, అక్టోబర్ 7: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల జనరల్ కౌన్సిల్ సమావేశం సోమవారం విద్యానగర్‌లోని సీపీ భవన్‌లో జరిగింది. ఈ కౌన్సిల్‌లో నూతన అధ్యక్ష, కార్యదర్శుల నియామకం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా కొండల్, కార్యదర్శిగా కోల స్వప్నలను నియమించారు. కమిటీ సభ్యులుగా పుణ్యవతి, జయసుధ, భారతి, మరో మూడు కో-ఆప్షన్ సభ్యులను కూడా నియమించారు. దీనికి ముఖ్య వక్తగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 20న వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

శ్రీలలితా త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అంబర్‌పేట మహంకాళి అమ్మవారు



ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారు

శ్రీలలితా దేవి అలంకరణలో జైస్వాల్‌గార్డెన్ మైసమ్మ అమ్మవారు

వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

అంబర్‌పేట, అక్టోబర్ 7: అంబర్‌పేట నియోజకవర్గంలో దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం అంబర్‌పేట మహంకాళి అమ్మవారిని శ్రీలలితాత్రిపుర సుందరీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఇందులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే బతుకమ్మకుంటలో గల శ్రీమైసమ్మ అమ్మవారు శ్రీధనలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. సేవా సమితి అధ్యక్షుడు కోట్ల శివకుమార్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. గోల్నాక డివిజన్, జైస్వాల్‌గార్డెన్‌లో గల శ్రీమైసమ్మ అమ్మవారిని శ్రీలలితా దేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు ఎన్.రమేశ్‌గౌడ్, చైర్మన్ జి.ప్రసన్నాంజనేయులు, ప్రధాన కార్యదరి యాదవరెడ్డి, పి.వెంకటేశ్ గౌడ్, శ్రీహరిచారి, జైస్వాల్‌గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ రామాగౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదనచారి, ఎ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చెప్పల్‌బజార్‌లో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్, తదితరులు పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బండసూరి, రమేశ్‌యాదవ్, అధ్యక్షుడు భీష్మాదేవ్, బండ వేణు, గోపి, బబ్బి, తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక, దుర్గానగర్‌లో శ్రీదుర్గామైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, తదితరులు



అబిడ్స్: మాజీ కార్పొరేటర్, ఖైరతాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పరమేశ్వరిసింగ్ ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మండపంలో పూజలు నిర్వహించిన ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ , తదితరులు



చెప్పల్‌బజార్‌లో యంగ్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్, తదితరులు



నాంపల్లి నియోజకవర్గం, మల్లేపల్లి బజార్‌ఘాట్ ముత్యాలమ్మ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి నీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ , నాయకులు చెన్నబత్తి లక్ష్మీనారాయణ ,కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్, తదితరులు

కార్వాన్ నియోజకవర్గం, లంగర్‌హౌస్ డివిజన్ , ఇబ్రహీంబాగ్‌లో జరిగిన మాతా విశాల్‌జాగరణ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు బాల్‌రాజ్, తదితరులు

లంగర్‌హౌస్ డివిజన్, సంగం రామాలయం వద్ద దసరా పండుగ రోజున జరిగే సభా కార్యక్రమానికి రావాలంటూ కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్‌ను కలిసి ఆహ్వానిస్తున్న ఉత్సవ సమితి అధ్యక్షుడు బోగి బాల్‌రాజ్ – మెహిదీపట్నం, అక్టోబర్ 7

యువ కళోత్సవం వేడుకలు ప్రారంభం

సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో యువ కళోత్సవం వేడుకలు సోమవారం రవీంద్ర భారతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎ.వాణిప్రసాద్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, చైర్మన్ పుంజాల ఆలేఖ్యలు హాజరై జ్యోతిప్రజ్వలనం చేసి బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు.

– రవీంద్రభారతి,అక్టోబర్ 7

దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు సన్మానం

అబిడ్స్, అక్టోబర్ 7 : పరశురాం మందిర్ విషయమై ప్రత్యేక చొరవ చూపిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీని బ్రాహ్మణ సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి సుధీర్ కుమార్ తివారి(పండిత్ మహారాజ్)తో పాటు పలువురు ఆయనను కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సురేఖ, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారికి ముక్కుపుడక..

అంబర్‌పేట మహంకాళి అమ్మవారికి బాగ్‌అంబర్‌పేట బుర్జుగల్లీకి చెందిన వెదురు మహేందర్‌రెడ్డి దంపతులు 8 గ్రాముల బంగారు ముక్కు పుడకను సోమవారం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, బింది మల్లికార్జున్‌గౌడ్, ఎర్రబోలు నర్సింహారెడ్డి, గడ్డం శ్రీధర్‌గౌడ్, దోమకొండ కిశోర్, కంచె చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. *– అంబర్‌పేట, అక్టోబర్ 7*

నాంపల్లి నియోజకవర్గం, రెడ్‌హిల్స్ డివిజన్, నీలోఫర్ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి పంపిణీ కేంద్రాన్ని సోమవారం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

– మెహిదీపట్నం, అక్టోబర్ 7

రైల్వే ప్లాట్‌ఫారంపై వృద్ధుడు మృతి

కాచిగూడ, అక్టోబర్ 7: అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు కాచిగూడ రైల్వేస్టేషన్‌లో మృతి చెందాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం ..గుర్తుతెలియని వృద్ధుడు(70) కాచిగూడ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం-3లో అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు చొక్కా, నీలి రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కింగ్‌కోఠి ప్రాంతానికి చెందిన సాలంబిన్ మహాపూజ్ ..కొన్ని రోజులుగా నగరంలోని పలు ప్రాంతాల్లో గంజాయి ప్యాకెట్లను విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి కాచిగూడ, రాజేంద్రనగర్ కాలనీలో గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 1.5 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

సెల్‌ఫోన్ మాయం..

ఇంట్లో ఖరీదైన సెల్‌ఫోన్ మాయమయిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సురేశ్‌కుమార్ వివరాల ప్రకారం.. తిలక్‌నగర్ ప్రాంతానికి చెందిన రాజయ్య కుమారుడు నాగరాజు .. గత నెల 30 న రాత్రి ఇంట్లో రూ.25 వేల విలువ గల సెల్‌ఫోన్‌ను పెట్టి మరుసటి రోజు చూసేసరికి కనిపించలేదు. మొత్తం గాలించినా ఆచూకీ కనపడలేదు. సోమవారం నాగరాజు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ మహిళా అధ్యక్షురాలు ప్రీతి, ప్రధాన కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, , మహాసభ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, హన్మంత్‌రావు, వినోద్‌కుమార్, అనిల్‌కుమార్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. *– కాచిగూడ, అక్టోబర్ 7*

దసరా పండుగను పురస్కరించుకుని మెహిదీపట్నం రేతిబౌలి వద్ద ఉన్న సింధు మహిళా కళాశాలలో సోమవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ ఆటలను ఉత్సాహంగా ఆడారు. పలువురు అమ్మవారి వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు ఐ. రామారావు, ప్రెసిడెంట్ వెంకటా చలపతి, సిబ్బంది పాల్గొన్నారు.

– మెహిదీపట్నం అక్టోబర్ 7

ఎగ్జిబిషన్ మైదానంలో గర్భా దాండియా ఉత్సవాలు ప్రారంభం

అబిడ్స్, అక్టోబర్ 7 : రాజస్థాని ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే రామాయణ్ మేళాలో భాగంగా గర్భా దాండియా ఉత్సవాలను సోమవారం ప్రారంభించారు. బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవిందరాఠి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవిందరాఠి మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ఎగ్జిబిషన్ మైదానంలో గర్భా దాండియా ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు ఈ నెల 10వరకు కొనసాగుతాయన్నారు. గర్భా దాండియా ఉత్సవాలకు విచ్చేసే వారికోసం ఉచిత పార్కింగ్ వసతిని కల్పించడంతోపాటు పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, ఎకనామిక్ కమిటీ కోశాధికారి వంశీ తిలక్, హనుమంతరావు, గిరిధారిలాల్ డాగా, మనోజ్ జైస్వాల్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందులు అందుబాటులో ఉంచాలి

అంబర్‌పేట, అక్టోబర్ 7 : అంబర్‌పేట డివిజన్, పటేల్‌నగర్ చౌరస్తాలో గల బస్తీ దవాఖానను కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల నుంచి పలు ఫిర్యాదులు రావడంతో కార్పొరేటర్ దవాఖానను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పేషెంట్లను దవాఖానలో అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్, సిబ్బందితో మాట్లాడుతూ.. దవాఖానకు వచ్చే రోగులకు సరైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యురాలు అయేషా అన్వారీ, సిస్టర్స్ పుష్పలత, శిల్ప, బీఆర్ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, సంతోష్‌చారి పాల్గొన్నారు.

అమ్మవారి మండపం వద్ద అన్నదానం

అబిడ్స్, అక్టోబర్ 7 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం యువత అధ్యక్షుడు మంగి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో భీంనగర్‌లోని భగత్‌సింగ్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు భీంనగర్‌లోని మాతా మండపంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కావూరి వెంకటేశ్, దేవేందర్‌సాగర్, హేమంత్‌రాజ్, బాబు,అనిత, సురేఖ,ప్రవీణ్ పాల్గొన్నారు.

అనుహ్యారెడ్డికి లండన్ ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ ప్రతిష్టాత్మక అవార్డు

గాంధీ జయంతిని పురస్కరించుకుని లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 55వ అంతర్జాతీయ సదస్సు, అవార్డుల వేడుకల్లో హైదరాబాద్ నగరానికి చెందిన కళాబంధు, డాక్టర్ జి.అనూహ్యారెడ్డి అసాధరణ వ్యాపార నైపుణ్యాలను గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారురు. ఈ సందర్భంగా సోమవారం అనూహ్యారెడ్డి మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో ప్రజలకు చేసిన సేవలకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూహ్యారెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. *– కాచిగూడ, అక్టోబర్ 7*

రైళ్లలో స్నాచింగ్..

కాచిగూడ, అక్టోబర్ 7: అజంతా రైల్లో ప్రయాణిరాలి బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు దొం గిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. ఏపీ, నెల్లూరు ప్రాంతానికి చెందిన ఫణికుమార్ భార్య గుగ్గిలం వెంకట పద్మావతి అజంతా రైల్లో కాచిగూడకు వస్తున్నది. మార్గమధ్య ఉమ్రీ రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు బోగిలోకి చొరబడి బ్యాగులో ఉన్న 40 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించారు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

జైపూర్ రైల్లో ..

జైపూర్ రైల్లో ప్రయాణికురాలి బం గారు ఆభరణాలను దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తె లిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ మారేడ్‌పల్లి ప్రాంతానికి చెందిన అరుణ్‌సింగర్ భార్య సలోని చౌవాన్ జైపూర్-కర్నూల్ రైల్లో కాచిగూడకు వస్తున్నది. మార్గమధ్య ఉమ్రీ-కర్కేలి రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు బోగిలోకి చొరబడి బ్యాగులో ఉన్న 7 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించారు. సోమవారం రాత్రి బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT : AT : L.B.NAGAR
O.S.No. 1034 of 2022

Between:
1. Smt. M.Sharada, 2. Smt. P.Vijaya Lakshmi, 3. Smt. G.Indira Bai, 4. R.Chaitanya Reddy. ..Plaintiffs
And
Smt. M.Kalavathi & others ...Defendants
To
D-2. P.Venu Gopal Reddy, S/o. Late P.Satyanarayana Reddy, R/o. H.No. 4-1-612/4, Ramkoti, Hyderabad-500 001.
D-10. P.Sai Sujith Reddy, S/o. P.Venu Gopal Reddy, R/o. H.No.4-1-612/4, Ramkoti, Hyderabad 500 001.

Take notice that the above named plaintiffs filed the above suit against you seeking Partition and Separate Possession in respect of the schedule 'A' to 'D' properties and the said suit is posted to 22-10-2024 for your appearance. Hence, you are hereby directed to appear either in person or through an advocate on the said date i.e., 22-10-2024 at 10.30 A.M. before the above Court, failing which the matter will be decided basing on the Documents available on Record.

//BY ORDER OF THE COURT//
N.RANGA RAO, Advocate
B/37, Santoshnagar Colony,
Saidabad, Hyderabad-59.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT : AT : L.B.NAGAR
I.A.No. 506 of 2022 in O.S.No. 1034 of 2022

Between:
1. Smt. M.Sharada, 2. Smt. P.Vijaya Lakshmi, 3. Smt. G.Indira Bai, 4. R.Chaitanya Reddy. ...Petitioners /Plaintiffs
And
Smt. M.Kalavathi & others ...Respondents/Defendants
To
R-2. P.Venu Gopal Reddy, S/o. Late P.Satyanarayana Reddy, R/o. H.No. 4-1-612/4, Ramkoti, Hyderabad-500 001.
R-10. P.Sai Sujith Reddy, S/o. P.Venu Gopal Reddy, R/o. H.No. 4-1-612/4, Ramkoti, Hyderabad-500 001.

Take notice that the above named plaintiffs filed the main suit against you seeking Partition and Separate Possession in respect of the schedule 'A' to 'D' properties and also filed the above I.A. seeking ad-interim injunction. The said I.A. is posted to 22-10-2024 for your appearance. Hence you are hereby directed to appear either in person or through an advocate on the said date i.e., 22-10-2024 at 10.30 A.M. before the above court, failing which the matter will be decided basing on the documents available on Record.

//BY ORDER OF THE COURT//
N.RANGA RAO, Advocate
B/37, Santoshnagar Colony,
Saidabad, Hyderabad-59.